# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 322 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 5-1-2025 | వెల : .రూ. 5.00




## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

- గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు
- గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది
- గ్రామిణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీజనవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా

-మిగతా 2 లో



## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

- ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన
- తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు
- సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే
- ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి

హైదరాబాద్,జనవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి.

-మిగతా 2 లో

# వ్యవసాయ భూములకే రైతుభరోసా



- 2వేలు పెంచుతూ...ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం
- భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా సాయం
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం
- వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ
- జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఎం రేవంత్

హైదరాబాద్,జనవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహా యించారు. రాళ్లూ,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన

-మిగతా 2 లో



## వణికిపోతున్న ఉత్తరాది రాష్ట్రాలు

- దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- ఆలస్యంగా 250 విమానాల రాకపోకల


న్యూఢిల్లీ,

చలి తీవ్రతకు ఉత్తర భారతం వణుకుతోంది. ఢిల్లీ సహా హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, బీహార్ రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. దీంతో దట్టమైన

-మిగతా 2 లో

## చిన్నచిన్న తప్పిదాలతోనే ఓడిపోయాం

- కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయి
- చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలకలో ఓడిపోయాం
- ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయంగా మారింది
- సిఎం చేతకాని తనం బయపడుతోంది
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు



హైదరాబాద్,జనవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని ..బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు.

-మిగతా 2 లో



## హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం

- ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు
- బుద్ధభవన్ వేదికగా వినతుల స్వీకరణ

హైదరాబాద్,

ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల

-మిగతా 2 లో

## ఢిల్లీ ఎన్నికల కోసం 29 మందితో బీజేపీ జాబితా



- సీఎం అతిషిపై బరిలో రమేశ్ బిధూరి
- ఆప్ అభ్యర్థి అరవింద్ కేజ్రీవాల్‌పై పర్వేష్ వర్మ పోటీ

న్యూఢిల్లీ, జనవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ 29 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేసింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిపై కల్కాజీ స్థానం నుంచి ఆప్ అభ్యర్థి రమేష్ బిధూరిని బీజేపీ నిలబెట్టింది.ఈ జాబితాలో బీజేపీ న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి పర్వేష్ వర్మను బరిలోకి దింపింది. ఆప్ అభ్యర్థి అరవింద్ కేజ్రీవాల్‌పై పర్వేష్ వర్మ పోటీ చేయనున్నారు.

-మిగతా 2 లో

## స్థానిక ఎన్నికలు లక్ష్యంగా రాజకీయం

- బీసీ నినాదంతో బీఆర్ఎస్ యత్నం
- మునుపటి ఛరిష్మా మళ్లీ వచ్చేనా

హైదరాబాద్,

బిఆర్ఎస్ బిసి నినాదం ఎత్తుకుంది. కవిత సవాళ్లు విసురుతోంది. ఇవి నిజమూనా..అయితే..రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ కవిత సవాళ్లు చేస్తోంది. దీంతో ఆమెపై కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది.

-మిగతా 2 లో

# వ్యవసాయ భూములకే రైతుభరోసా

(మొదటి తరువాయి)

భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

(మొదటి తరువాయి)

గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం

(మొదటి తరువాయి)



తవరకు, తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని రంగనాథ్ సూచించారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 040-29565758, 040-29560596 నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణల పై నేరుగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వాహించనున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదుకు సంబంధిత ఆధారాలతో రావాలని హైడ్రా కమిషనర్ సూచించింది. మొదటగా వచ్చిన 50 మంది ఫిర్యాదుదారులకు టోకెన్స్ ఇచ్చి.. టోకెన్ ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇకపోతే హైదరాబాద్ మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కన్నెర్ర జేశారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రోడ్డును ఆనుకొని 5 అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగనాథ్ అక్కడికి వెళ్లి పరిశీలించగా.. 684 గజాల స్థలంలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల్లో భవనం నిర్మాణంలో ఉంది. జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజు నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను పరిశీలించారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధరించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. పూర్తి వివరాలు పరిశీలించాక ఆ భవనంపై చర్యలు తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు. హైకోర్టు ఆర్డర్ ఆధారంగా గతేడాది మార్చిలో బిల్డింగ్ కొంతభాగాన్ని జీహెచ్ఎంసీ కూల్చేసింది. ఇవేవీ పట్టించుకోకుండా కొనసాగుతున్న ఈ బిల్డింగ్‌ను కూల్చేయాలని హైడ్రా నిర్ణయం తీసుకుంది.

# స్థానిక ఎన్నికలు లక్ష్యంగా రాజకీయం

(మొదటి తరువాయి)

పదేళ్లు బిసిలను దూరం పెట్టిన ఘనులని ఎదురుదాడితో కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పుడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. అందుకే బిసి నినాదాన్ని ఎత్తుకుంది. పార్టీలో ఉండేవారు జరుకోకుండా ఉండాలన్న కసరత్తు చేస్తున్నారు. ఎదురుదాడితో పాటు, రైతు భరోసా, బిసి నినాదంతో ముందుకు సాగుతున్నారు. అయితే కెసిఆర్ మారోమారు రంగంలోకి దిగాలని కేడర్ కోరుకుంటోంది. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటున్నా..ఆయన పెద్దగా కదిలి రావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని మళ్లీ ఉద్యమ స్థాయిలో సిద్ధం చేయాలని కేటిఆర్ పట్టుదలగా ఉన్నారు. జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే అడపాదడపా జనంలోకి వెళుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. క్యాడర్ సహకారం లేకపోవడంతో నేతలు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామన్న అంచనాలు తలకిందులు అయ్యాయి. దీంతో కారు క్యాడర్‌లో నిరూత్సాహం ఆవహించింది. దాన్ని పొగొట్టే ప్రయత్నంలో కేటిఆర్ పలు మీటింగ్‌లు పెట్టినా పెద్దగా ఫలితం రావడం లేదు. ఈ క్రమంలోనే స్థానిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందరగోళ రాజకీయాలు ఉంటాయని ఛోటామోటా నేతలు కార్యకర్తలకు సర్దిచెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేసారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు కార్యకర్తలను కాపాడుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ-బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.

# తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించుకోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.

# చిన్నచిన్న తప్పిదాలతోనే ఓడిపోయాం.

(మొదటి తరువాయి)

బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింని తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మి ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరించే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు. కోటిన్నర ఎకరాలకి నీళ్ళు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే కాళేశ్వరంని బాగు చేయడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

# వణికిపోతున్న ఉత్తరాది రాష్ట్రాలు

(మొదటి తరువాయి)

పొగ మంచు కమ్మేసింది. పొగమంచు కారణంగా విమాన, రైలు సర్వీసులకు ఆటంకం ఏర్పడింది. దట్టమైన పొగమంచు కారణంగా ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విజిబిలిజీ జీరోకు పడిపోయింది. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు రాకపోకలు సాగించే దాదాపు 250 విమానాలు ఆలస్యమయ్యాయి. 40 విమానాలను అధికారులు రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. స్పైస్‌జెట్, ఇండిగో, ఎయిర్ ఇండియా సహా పలు విమానయాన సంస్థలు తమ ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేశాయి. ఇక కోల్‌కతా విమానాశ్రయంలో 40 విమాన సర్వీసులు ఆలస్యం అయ్యాయి. మరో ఐదు విమానాలను రద్దు చేసినట్లు ఫ్లైట్ మానిటరింగ్ ప్లాట్‌ఫాం ఫ్లైట్‌రాడార్ తెలిపింది. చండీగఢ్, అమృత్‌సర్, ఆగ్రా సహా ఉత్తరాదిలోని ఇతర విమానాశ్రయాల్లోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. ఆయా విమానాశ్రయాల్లో విజిబిలిటీ జీరోగా నమోదైంది. మరోవైపు రైలు సర్వీసులకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రస్తుత సమాచారం ప్రకారం.. వివిధ ప్రాంతాల నుంచి ఢిల్లీకి వచ్చే 50కిపైగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి.

# ఢిల్లీ ఎన్నికల కోసం 29 మందితో బీజేపీ జాబితా

ఈ స్థానంలో సందీప్ దీక్షిత్‌ను కాంగ్రెస్ బరిలోకి దింపింది. మరోవైపు దుష్యంత్ గౌతమ్ కరోల్ బాగ్ నుంచి, మంజిందర్ సింగ్ సిర్సా రాజౌరీ గా÷-దర్గ÷న్ నుంచి, కైలాష్ గెహ్లాట్ బిజ్వాసన్ నుంచి పోటీ చేయనున్నారు. కరోల్ బాగ్ నుంచి దుష్యంత్ గౌతమ్, రాజౌరీ గా÷-దర్గ÷న్ నుంచి మంజిందర్ సింగ్ సిర్సా, బిజ్వాసన్ నుంచి కైలాష్ గెహ్లాట్, గాంధీ నగర్ నుంచి అరవిందర్ సింగ్ లవ్లీ సహా పలువురికి టికెట్లు ఇవ్వబడ్డాయి. ముఖ్యమంత్రి అతిషిపై కల్కాజీ స్థానం నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు అల్కా లాంబా పోటీ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ శుక్రవారం ప్రకటించింది. అల్కా కాంగ్రెస్‌ను వీడి 2013లో ఆప్‌లో చేరి 2015లో చాందినీ చౌక్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. గత ఎన్నికల్లో చాందినీ చౌక్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ 48 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ముందుగా రెండు జాబితాలను విడుదల చేసి 47 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాపై జంగ్‌పురా నుంచి ఫర్హాద్ సూరీని కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించింది. కాగా, బీజేపీ సర్దార్ తర్విందర్ సింగ్ మార్వాను రంగంలోకి దించింది.

## తెలుగు పంచాంగం 5/1/2025, ఆదివారం

**సమయ సమాచారం:**
**సూర్యోదయం:** ఉదయం 6:50
**సూర్యాస్తమయం:** సాయంత్రం 5:51
**తిథి:**
శుక్ల పక్ష షష్ఠి
**ప్రారంభం:** జనవరి 4 ఉదయం 4:10
**ముగింపు:** జనవరి 5 ఉదయం 4:36
**నక్షత్రం:**
శతభిషం
**ప్రారంభం:** జనవరి 4 ఉదయం 12:14
**ముగింపు:** జనవరి 5 ఉదయం 12:47
**శుభ సమయాలు:**
**అమృతకాలం:** మధ్యాహ్నం 12:00 నుండి 1:35 వరకు
**అభిజిత్ ముహూర్తం:** మధ్యాహ్నం 11:58 నుండి 12:42 వరకు
**అశుభ సమయాలు:**
**రాహుకాలం:** సాయంత్రం 4:27 నుండి 5:50 వరకు
**యమగండం:** మధ్యాహ్నం 12:21 నుండి 1:43 వరకు
**దుర్ముహూర్తం:**
**ఉదయం** 4:36 నుండి 5:19 వరకు
**మధ్యాహ్నం** 2:50 నుండి 3:32 వరకు
**వర్జ్యం:** రాత్రి 6:36 నుండి 8:10 వరకు
ఆదివారం రోజున సూర్య నారాయణుని పూజ, సూర్య అర్చన మరియు దానధర్మాలు శుభప్రదంగా ఫలితాలనిస్తాయని పండితులు చెబుతున్నారు.

# ఆమనగల్లు అభివృద్ధిపై బీజేపీ నేత శ్రీకాంత్ సింగ్ ప్రశ్నలు



**ఆమనగల్లు, జనవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్, ఆమనగల్లు అభివృద్ధిపై బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమనగల్లు అభివృద్ధి ఏమిటో చెప్పాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. శ్రీకాంత్ సింగ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 2 లక్షల ఇండ్లను మంజూరు చేసిందని, కానీ ఆ నిధులను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కదారి పట్టించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు. బిసి బంధు, దళిత బంధు వంటి పథకాలు అర్హులైన నిరుపేదలకు అందలేదని, గులాబీ కార్యకర్తలకే దక్కాయని అన్నారు. ఆమనగల్లు పట్టణంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం హామీ ఇచ్చిన కేసీఆర్, ఎందుకు కట్టించలేకపోయారని ప్రశ్నించారు. చంద బావి నుండి తలకొండపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం రూ. 37 కోట్లు మంజూరు చేస్తే, పనులను తలకొండపల్లి నుండి ప్రారంభించడం ఎందుకు సమంజసం అని ప్రశ్నించారు. ఆమనగల్లు మున్సిపాలిటీకి ఇంటింటికి తాగునీరు అందించాలనే ఉద్దేశంతో రూ. 32 కోట్లు మంజూరు చేయించినా, పనులు ప్రారంభించలేదని అన్నారు. ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ. 1750 కోట్లు మంజూరు చేసినా, పనులు ప్రారంభించలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేయాలని, అర్హులకు అన్యాయం చేయకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని కోరారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని, ప్రజలు వీరి మాయమాటలు నమ్మే స్థితిలో లేరని శ్రీకాంత్ సింగ్ అన్నారు.

# ఆమనగల్ మున్సిపల్ ఆఫీస్ ముందు 48 గంటల దీక్ష ప్రారంభం




**ఆమనగల్, జనవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్ మున్సిపల్ ఆఫీస్ ముందు 48 గంటల దీక్ష ఈరోజు ప్రారంభమైంది. దీక్ష రేపు ఆదివారం సాయంత్రం వరకు కొనసాగుతుంది. తెలంగాణ మున్సిపల్ కార్మికులు, హ్యాండ్ కార్మికులు దీక్షలో పాల్గొన్నారు. సిఐటియు ఆమనగల్ ఏరియా కన్వీనర్ జి పెంటయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు మున్సిపల్ కార్మికులు ధర్నాలో పాల్గొని, ప్రభుత్వం వచ్చినప్పుడు కనీస వేతనం, 26,000 రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటినా, కార్మికుల సమస్యలు పరిష్కరించబడలేదని, అందుకే ఈనెల 6న కలెక్టర్ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జిల్లా నాయకులు ఒగ్గు రవి, చిట్టిబాబు, సుధాకర్, చిన్న పట్టాభి, జై నరసింహ, అంసమ్మ, కే యాదమ్మ, జయ లక్ష్మమ్మ, కే సుగుణమ్మ, జే బాలమణి, జే యాదమ్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.ల

# సీతక్క కు ఘనస్వాగతం పలికిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**-పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్క**
**-35కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు**

**షాద్ నగర్, జనవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కేశంపేట్ రోడ్డు ముఖ్య కూడలి వద్ద మంత్రి సీతక్కకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘన స్వాగతం పలికారు.మధురాపురం గ్రామ ప్రజల మధుర జ్ఞాపకాన్ని గుర్తుంచుకుంటానని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం మధురపురం గ్రామంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల కార్యక్రమాల కోసం పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన మంత్రి సీతక్క, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలకు గ్రామస్తులు భారీ స్వాగతాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ మహిళలు ఊరి పొలిమేరలో బోనాలతో స్వాగతం పలికారు. మంత్రికి మహిళలు తిలకం దిద్ది గ్రామంలోకి ఆహ్వానించారు. గ్రామంలో సుమారు 8 కోట్ల రూపాయల నిధులతో కమ్మదనం నుండి మధురాపురం, షేరిగూడ వరకు బిటి రోడ్డు నిర్మించేందుకు మంత్రి చేతుల మీదుగా ఎమ్మెల్యే శంకర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రామంలో కమ్యూనిటీ హాల్ భవనాన్ని మంత్రి, ఎమ్మెల్యే శంకర్ ఇరువురు కలిసి ప్రారంభించారు. లాంఛనంగా ప్రారంభించారు.మహిళా సంఘాల అభివృద్ధి కోసం రూ 50 కోట్ల చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. గ్రామంలో ప్రజలు మంత్రి సీతక్కకు కనివిని ఎరుగని రీతిలో స్వాగతం పలుకుతూ పూలవర్షం కురిపించారు. ప్రజలు చూపిన ఆదరాభిమానాలకు ఎమ్మెల్యే శంకర్ స్పందిస్తూ ఇంత పెద్ద ఎత్తున తమకు స్వాగత సత్కారాలు ఏర్పాటు చేసిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున ప్రజలు ప్రతి ఇంటి నుండి తరలి రావడం శుభ సూచకమని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ,, మహిళలు



అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే మహిళ శక్తి,ఈవెంట్ మేనేజ్మెంట్ పథకాలు చేపడుతున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల క్షేమం గురించి ఆలోచించే ఉచిత బస్సుని ఇవ్వడం జరిగింది. ఇన్ని పథకాలని అమలు చేస్తున్న మన ముఖ్యమంత్రిని గత ప్రభుత్వం నాయకులు ఓర్వలేక పోతున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. గత ప్రభుత్వంలో వాళ్ళు చేసింది ఏమి లేదు. షాద్ నగర్ నియోజకవర్గం డెవలప్మెంట్ సిసి రోడ్డు బిటి రోడ్లు ఇచ్చే బాధ్యత నాది కాబట్టి తప్పకుండా చేస్తానని మాట ఇచ్చారు.నియోజకవర్గ పరిధిలోని మధుల పూర్,నందిగామ మండలంలోని అప్పరెడ్డి గూడ,వీర్లపల్లి, చేగురు గ్రామపంచాయతీ లలో పలుఅభివృద్ధి కార్యక్రమలలో పాల్గొన్నారు. ప్రభుత్వం పేద,మధ్య తరగతి మహిళల కోసం ఎన్నో పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకొని వచ్చారని దీనిపై బీఆర్ఎస్ కళ్ళలో నిప్పులు పోసుకున్నారని వాపోయారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కాశీనాథ్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, విశ్వం, చెన్నయ్య, పురుషోత్తం రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, మరో అధికారి సురేష్, షాద్ నగర్ ఆర్డిఓ సరిత, ఎంఆర్ఓ పార్థసారథి, ఎంపీడీవో బన్సిలాల్, వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్, తదితర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళాభ్యున్నతికి సావిత్రిబాయి పూలే కృషి గొప్పది

**- టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్**



**షాబాద్, జనవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
షాబాద్ గురుకుల పాఠశాలలో టి ఎస్ ఎస్ ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు గారికి ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి దారి చూపిన సావిత్రిబాయి పూలే మార్గదర్శి అని, ఆమె చేసిన కృషి గొప్పదని అన్నారు. సావిత్రిబాయి పూలే కులవివక్ష, పితృస్వామిక పేదలపై పోరాడి, వనితలకు విముక్తి సాధ్యమని నిరూపించిన సామాజిక సంస్కర్త అని, ఆమె ఆధునిక భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని పేర్కొన్నారు. ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టిన సావిత్రిబాయి పూలే సమాజంలో గొప్ప మార్పుకు పునాది వేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించి, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని లక్ష్మీనివాస్ పిలుపునిచ్చారు. బహుజనుల చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి. వినోల, గౌతమి, క్రాంతి, రాధిక, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలవల్ల మానసిక ఉత్సాహాన్ని, ఉల్లాసాని పెంపొందిస్తాయి

**-ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ ముదిరాజ్**

**కడ్తాల్,జనవరి 4(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి గారి పూర్తి సహకారంతో తన తండ్రి గారైన కీ.శే గూడూరు నారాయణ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 బటర్ ఫ్లై సిటీ మైదానంలోకి విచ్చేసి కీ.శే గూడూరు నారాయణ రెడ్డి గారికి నివాళులు అర్పిస్తూ జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు .ఈ సందర్భంగా మాట్లడుతూ మాజీ ఎంపీటీసీ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి గారి పూర్తి సహకారంతో తన తండ్రి గారైన కీ.శే గూడూరు నారాయణ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకొని మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలన్నారు. క్రీడల్లో కల్లా క్రికెట్ ఆట చాలా ప్రాముఖ్యత ఉంటుందని, ఈ క్రీడలో మనిషి శరీరం మొత్తం కూడా వ్యాయామం చేయడం జరుగుతుందని కాబట్టి క్రికెట్ ఆటవల్ల మనిషికి




మానసిక శక్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, సీనియర్ నాయకులు మంగలిపల్లి నర్సింహా, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోసు రవి, టౌన్ యూత్ అధ్యక్షుడు బానుకిరణ్, హనుమాన్ యూత్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, విజయ్ గౌడ్, కేశనీ మహేష్, ఆర్గనైజర్స్ సన్నీ అనీల్ గౌడ్, ఇమ్రాన్ బాబా, రమణ, రెను కుమార్, కిరణ్ చారి, మహేష్, నరేష్, లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా గందె సురేష్ గుప్తా ఎన్నిక

-జిల్లా అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేయనున్న గందె సురేష్ గుప్తా

-నేడు హైదరాబాద్ చంపాపేటలోని సామ సరస్వతి గార్డెన్ లో ప్రమాణ స్వీకారోత్సవం

-ప్రమాణస్వీకారం కి హాజరుకానున్న తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు డి.శ్రీధర్ బాబు మరియు రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ గుప్త

-జిల్లా మరియు రాష్ట్ర నాయకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తప్పకుండా హాజరు అవ్వాలని కోరిన సంఘం నాయకులు



షాద్ నగర్, జనవరి 4(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా షాద్ నగర్ పట్టణానికి చెందిన గందే సురేష్ గుప్తా అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో హైదరాబాద్ చంపాపేటలోని సామ సరస్వతి గార్డెన్ లో రేపు ఉదయం 10:30 గంటలకు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరుపనున్నారు. ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం, యువజన సంఘం, మరియు వాసవి సేవాదళ్, రాజకీయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సంఘం సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మరియు పరిశ్రమ మరియు వాణిజ్య శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరు కానున్నారు. మరియు సభా ప్రారంభకులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మరియు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం గుప్తా హాజరు కానున్నారు.ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులకు ఆర్యవైశ్య సంఘం సభ్యులు అభినందనలు తెలియజేశారు. అయితే ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి జిల్లా మరియు రాష్ట్ర నాయకులు అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు సభ్యులు తప్పకుండా హాజరు అవ్వాలని నూతనంగా ఎన్నికైన సభ్యులు కోరడం జరిగింది.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శ



వెల్దండ, జనవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

వెల్దండ మండల కేంద్రానికి చెందిన బసవ నోని శ్రీనివాసులు అనారోగ్యంతో మృతి చెందడంతో, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆయన మృతదేహాన్ని పరామర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. అదే విధంగా, వెల్దండ మండల కుప్పగండ్ల గ్రామంలో కానుగుల కుమార్ అనారోగ్యంతో మృతి చెందడంతో, జైపాల్ యాదవ్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. కేస్లీ తండాలో మెగావత్ నర్సింగ్ అనారోగ్యంతో మృతి చెందడంతో, జైపాల్ యాదవ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, మృతుడి భార్యకు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ మాజీ అధ్యక్షులు భాస్కరరావు, సింగల్ విండో మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్, డైరెక్టర్ మాజీ సర్పంచ్ బాల లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ శేఖర్ ముదిరాజ్, వెల్దండ మాజీ సర్పంచ్ ప్రభాకర్, వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి ప్రసాద్, పోలే అశోక్, చంద్రమోహన్ రెడ్డి, నాగయ్య, సత్యం, శీను, శంకర్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సాధారణ సమావేశంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ, జనవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

దేవరకొండ పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, సిబ్బంది ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు. గత 10 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాటికి కావలసిన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. త్వరలో దేవరకొండ ఆసుపత్రిని 100 పడకల నుండి 200 పడకల ఆసుపత్రిగా మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వైస్ చైర్మన్ రహత్ అలీ, కౌన్సిలర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యాట గీత నరసింహ ముదిరాజ్



హైదరాబాద్, జనవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కల్వకుర్తి నియోజకవర్గ ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి గార్లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, అమనగల్ మార్కెట్ కమిటీని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అర్హులైన ప్రజలందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సూచించారు. రాబోయే సర్పంచ్ లోకల్ బాడి ఎన్నికలలో కలిసికట్టుగా పనిచేసి అన్ని గ్రామ పంచాయతీలను క్లీన్ స్వీప్ చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కలిసిన కల్వకుర్తి ఆర్యవైశ్య నాయకులు



కల్వకుర్తి, జనవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాతను ఆమె చాంబర్‌లో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఈ కార్యక్రమంలో, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, కర్మన్ ఘాట్ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆకుల రమాకాంత్,రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం

పాలేరు ఆర్సీ .04జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)

ముఖ్యమంత్రి సహాయనిధి. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి వరం లాంటిదని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూసుమంచి, నేలకొండపల్లి,బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకంలో వివిధ రకాల రోగాలను, అదనంగా చేర్చి నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కూసుమంచి మండల నాయకులు కొమరవెల్లి ఆలింగ లింగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భారీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు, కంచర్ల జీవన్ రెడ్డి, మాదాసు ఉపేందర్ రావు, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కొండా మహిపాల్, బెల్లంకొండ వెంకన్న,బారి వీరభద్రం, చాట్ల పరశురాం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తలకొండపల్లిలో మహిళా ఉపాధ్యాయుల సన్మానం




తలకొండపల్లి, జనవరి 4 (నీలగిరి ఎక్స్ప్రెస్)

తలకొండపల్లి మండల కేంద్రంలోని జెడ్పీఎచ్ఎస్ హైస్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో, అమ్మ ఆదర్శ పాఠశాల స్కూల్ చైర్మన్ పెరుమాండ్ల లలితమ్మగారు, ఎంఈవో చాప్లా నాయక్ అధ్యక్షతన మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా, చైర్మన్ పెరుమాండ్ల లలితమ్మ మాట్లాడుతూ, మహిళా ఉపాధ్యాయుల కృషిని గుర్తించి తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం గర్వకారణమని, ఇది సంతోషకరమైన విషయం అని అన్నారు. ఆమె సమాజంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, నేటి సమాజాన్ని తీర్చిదిద్దడంలో మహిళలకున్న ప్రాధాన్యతను వివరించారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే మాటలను వింటూ, మంచిగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాన్సీ మెడం మరియు మహిళా ఉపాధ్యాయ బృందాన్ని సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మర్రి నిరంజన్ రెడ్డి





ఇబ్రహీంపట్నం జనవరి 4 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు & సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని హైదరాబాద్ లో ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మర్యాదపూర్వంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసిన

### - మంఖాల దాస్



ఇబ్రహీంపట్నం జనవరి 4 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ ప్రదేశ్ కమిటి సేవాదల్ వైస్ ప్రెసిడెంట్ మంఖాలదాసు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి ని మరియు తెలంగాణ రాష్ట్ర యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ని తెలంగాణ ప్రదేశ్ కమిటి సేవాదల్ వైస్ ప్రెసిడెంట్ మంకాల దాసు మర్యాదపూర్వకంగా కలిసి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి జ్ఞాపికను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి అందజేశారు . ఈ కార్యక్రమంలో యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మరియు ప్రదేశ్ కమిటీ సేవాదల్ జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి గారు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శ్యామ్ , మండల అధ్యక్షులు పూజారి రాకేష్ కుమార్ గున్ గల్ మాజీ ఎంపీటీసీ కాశమళ్ళ యాదయ్య , గొల్లపల్లి భాస్కర్ గౌడ్, కిషన్ నాయక్, గున్ గల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుర్కి అశోక్ , మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ , మధుసూదన్ , నర్సింహా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో సీసీ రోడ్ల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ

అచ్చంపేట, జనవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)



అచ్చంపేట పట్టణ పరిధిలో ప్రజా పాలనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సీసీ రోడ్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కో ఆప్షన్ నెంబర్ కౌన్సిలర్ గౌస్, శంకర్ బాలాజీ, ఐఎన్టి తాలూకా అధ్యక్షులు మహబూబాబాద్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి విద్య వ్యవస్థ అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

-కల్వకుర్తి శాసన సభ్యులు - కసిరెడ్డి నారాయణ రెడ్డి



కడ్తాల్,జనవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్) : కడ్తాల్ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల ఏర్పాటు చేసిన సమావేశంలో కల్వకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ సర్కార్ చర్యలు చేపట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కల్వకుర్తి నియోజకవర్గానికి వివిధ ప్రైమరీ మరియు పరిషత్ పాఠశాలలకు 20రూ.కోట్లకు పైగా విడుదల చేసి స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించిందనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యాశాఖ బలోపేతానికి ఎన్నో కోట్ల నిధులు విడుదయ్యాయాని అన్నారు. గత సర్కార్ చేపట్టలేని ఎన్నో పనులను వేగంగా పూర్తి చేసి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ వివిధ మండలాలకు కొత్తగా వంట రూములు, తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, తరగతి గదులు మరియు రీపర్లు ఉన్న తదితర పనులు పూర్తిచేసి విద్యార్థులకు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడమె ప్రభుత్వ లక్ష్యంనీ అన్నారు. అదేవిధంగా ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఏంఈవో పోస్టుల్లో హెచ్ఎంలను నియమించిందనీ అన్నారు. ఇక పదేండ్లలో ఒక్క డీఎస్సీ మాత్రమే వేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వము చెంపపెట్టులా కేవలం పదినెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త టీచర్లను నియమించిందనీ తెలిపారు. దీని ఫలితంగా పాఠశాలల అభివృద్ధితోపాటు విద్యాబోధన మెరుగుపడుతుందని అన్నారు. పీసీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ శర్మ, డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు బీఛ్యా నాయక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మ నాయక్, మాజీ ఎంపిపి కమ్లి మోత్య నాయక్, నాయకులు జంగీర్ అలి, యాదగిరి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రభు .హీరసింగ్. తులసిరం. జాహవార్లల్. యాదగిరిరెడ్డి. శంకర్ నాయక్ మరియు తదితరులు ఉన్నారు.

# ప్యాబ్ సిటీలో ధనుర్మాసం భక్తజన సందోహం



తుక్కుగుడా, జనవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్) శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి స్వయంభూ దేవస్థానంలో ధనుర్మాస పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. అనువంశిక ధర్మకర్తలు శేషం జగన్నాథాచార్యులు, శేషం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యపూజలు, ప్రత్యేక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ధనుర్మాసం 19వ రోజు విశేష పాశురం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. మహిళా భక్తులు స్వామివారికి దివ్య హారతులు సమర్పించగా, భక్తులు ఆధ్యాత్మిక ఆహ్లాదంలో మునిగిపోయారు. ఈ ప్రత్యేక పూజల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనం చేసుకోవడం జరిగింది. హారతుల వెలుగులో స్వామివారి రూపం చూసి భక్తులు ఆనందభరితులయ్యారు. అనువంశిక ధర్మకర్తలు ధనుర్మాస పూజల పుణ్యం గురించి వివరించారు. ఈ సేవలు భక్తులకు ఆధ్యాత్మిక ఆరాధనతో పాటు మనో శాంతిని ప్రసాదిస్తాయని తెలిపారు. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, "ఇంకా కొన్ని రోజులు జరిగే ధనుర్మాస ఉత్సవాలకు ప్రతి భక్తుడు హాజరై స్వామివారి అనుగ్రహం పొందాలి" అని కోరారు.

భక్తులు పూజల సందర్భంగా స్వామివారి కృపను పొందడం గురించి ఆనందం వ్యక్తం చేశారు. "ఇది ఒక దైవిక అనుభూతి" అని పలువురు భక్తులు వ్యాఖ్యానించారు.

# మృతుల కుటుంబాలకు ఎర్రోళ్ల రాఘవేందర్ ఆర్థిక సాయం



కడ్తాల్, జనవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్) కడ్తాల్ గ్రామానికి చెందిన మీగడి అంజయ్య మరియు ఎర్రోళ్ల సత్తయ్య అనారోగ్యంతో మరణించడం పట్ల తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రాఘవేందర్, ప్రతి కుటుంబానికి 3000 రూపాయల చొప్పున, మొత్తంగా 6000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా, కడ్తాల్ మండల మాజీ జెడ్పిటిసి మరియు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్, ఎర్రోళ్ల సత్తయ్య కుటుంబానికి 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, కడ్తాల్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ, ముదిరాజ్ పెద్దలు మూడ బాలయ్య ముదిరాజ్, మూఢ అశోక్, క్యామ మహేష్, మూడ యాదగిరి, మూడ గణేష్, యువకులు, నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం





యాచారం, జనవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్) రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ, మహిళా సంఘం, యువజన సంఘం, వాసవి సేవాదళ్, రాజకీయ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఈరోజు ఉదయం 10:30 గంటలకు సామ సరస్వతి గార్డెన్, చంపాపేట్, హైదరాబాద్‌లో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి యాచారం మండలం ఆర్యవైశ్య సంఘం సభ్యులు, కుటుంబ సభ్యులు, మహిళలు, యువజన విభాగం, రాజకీయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రొద్దుట్టురి సురేందర్ గుప్త ఒక ప్రకటనలో తెలిపారు.

# హైటెక్స్ కన్వెన్షన్ లో అంగరంగ వైభవంగా అమెరికా ఆప్త కాటలిస్ట్

-ముఖ్య అతిథులుగా జెవిఆర్, కొండ దేవయ్య పటేల్...




హైదరాబాద్, జనవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్) అమెరికా ఆప్త కాటలిస్ట్ కార్యక్రమం అటేక్స్ కన్వెన్షన్ హైదరాబాద్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కాపులు మున్నూరు కాపులు ఆప్త కాటలిస్ట్ ప్రెసిడెంట్ త్రినాధ్ ముద్రగడ అధ్యక్షతలో ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపారస్తులు అన్ని రకాల ఉద్యోగస్తులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మరియు జాతీయ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ఉపాధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వరరావు (జెవిఆర్) మున్నూరు కాపు జిహెచ్ఎంసి హైదరాబాద్ అధ్యక్షులు మహేందర్ పటేల్ పాల్గొని ఆప్త కాటలిస్ట్ కార్యక్రమం ఏర్పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సామాజికంగా కాపుల మున్నూరు కాపులు వివిధ రాష్ట్రాల నుంచి వివిధ దేశాల నుంచి పాల్గొని, ఈ కార్యక్రమం జరుపుకున్నందుకు ప్రపంచంలోనే వ్యాపార రంగానికి మరియు అన్ని విధాలుగా సౌకర్యవంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కాపులు మున్నూరు కాపులు ఒక్క దగ్గరికి వచ్చి ఆప్యాయతను పంచుకుంటూ వ్యాపారం మెలుకలు ఉద్యోగ మెలుకులు తెలుసుకొని ఇంకా ఎంతో అభివృద్ధి చెందేందుకు దోహద పడుతుందని అన్నారు.

## ఆలా శశివర్ధన్ రెడ్డి కి నివాళులర్పించిన రావుల



వనపర్తి, జనవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్) శనివారం దేవరకద్ర నియోజకవర్గంమాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నా కీ,శే,ఆల శశివర్ధన్ రెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా భూత్పూర్ మండలం అన్నా సాగర్ గ్రామంలో ప్రథమ వర్ధంతి లోమాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, వారితో పాటు నాయకులు వనపర్తి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ మాజీ జెడ్పిటిసి సభ్యులు పి. విశ్వేశ్వర్ మాజీ ఎంపీపీ జి. శ్రీమతి మౌనిక,మాజీ సర్పంచ్ చెన్నకేశవరెడ్డి , ప్రశాంత్, ప్రేమ దానం, కొత్తకోట బాలయ్య నాయుడు తదితరులు ఉన్నారు.

## మేఘన్నఅభయస్తం భరోసా మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

-మేఘన్న అభయస్తం భరోసా మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



వనపర్తి, జనవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్) : వనపర్తి జిల్లా కేంద్రంలో గాంధీనగర్ 19 వ వార్డులో మరణించిన శాంతమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. వనపర్తి పట్టణంలో గాంధీనగర్ 19 వ వార్డుకు చెందిన శాంతమ్మ శనివారం మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ వనపర్తి %మీూా% తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం పాల్గొన్న నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఆంజనేయులు అందరూ కలిసి మరణించిన శాంతమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

**వనపర్తి జిల్లా కేంద్రంలో**

గాంధీనగర్ 19 వ వార్డులో మరణించిన శాంతమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. వనపర్తి పట్టణంలో గాంధీనగర్ 19 వ వార్డుకు చెందిన శాంతమ్మ శనివారం మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ వనపర్తి MLA తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం పాల్గొన్న నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఆంజనేయులు అందరూ కలిసి మరణించిన శాంతమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

## పి ఆర్ టీ యు. నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన విద్యాధికారి మద్దిలేటి





**వనపర్తి, జనవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
శనివారం వనపర్తి పట్టణంలోని ఎం ఆర్ సి కార్యాలయం యందు వనపర్తి మండల విద్యాధికారి మద్దిలేటి పి ఆర్ టీ యు తెలంగాణ స్టేట్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు అనంతరం మండల విద్యాధికారికి పి ఆర్టి యు సంఘం తరఫున పలువురు ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పి ఆర్ టీ యు అధ్యక్షులు, యమ్ బౌద్ధ రెడ్డి, పి ఆర్ టి యు వనపర్తి మండల అధ్యక్షులు ఎమ్ . బాల నాగయ్య తో పాటు ,సంఘము జిల్లా,మండలం నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## ప్రపంచ లూయిస్ బ్రెయిలీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో సన్మాన కార్యక్రమం



**హైదరాబాద్, జనవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: ప్రపంచ లూయిస్ బ్రెయిలీ దినోత్సవం సందర్భంగా ముసరాంబాగ్‌లోని ఆంధ్రుల హాస్టల్ అధ్యక్షుడు శేఖర్ యాదవ్, గుంత కోడూర్ అర్జున్ యాదవ్ టీచర్‌ను సత్య హరిచంద్ర ఫెడరేషన్ చైర్మన్ జూపల్లి రాములు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా, రాములు మాట్లాడుతూ, సమాజంలో ఆంధ్రులు కూడా మనలాంటి మానవులేనని, వారికి సమాన హక్కులు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆంధ్రులకు ప్రత్యేక సౌకర్యాలు, విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా వారు సమాజంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించగలరని తెలిపారు. ఆంధ్రుల గురించి అపోహలు తొలగించాలని, వారికి సరైన వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని రాములు వివరించారు. సాంకేతిక పరిజ్ఞానం ఆంధ్రుల జీవితాలను మార్చిందని, బ్రెయిలీ లిపి, స్కిన్ రీడర్లు, స్మార్ట్ క్రేన్లు వంటి పరికరాలు వారికి చాలా ఉపయోగపడుతున్నాయని రాములు చెప్పారు. లూయిస్ బ్రెయిలీ చూపు లేని వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని రాములు యాదవ్ కొనియాడారు.

## ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి బొజ్జ జన్మదినోత్సవ వేడుకలు..



**భువనగిరి, జనవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**



తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జాగృతి డిగ్రీ కళాశాల మరియు పీజీ కళాశాలలు మరియు జీనియస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి బొజ్జ జన్మదినోత్సవ వేడుకలు శనివారం అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా జాగృతి డిగ్రీ కళాశాల ఆవరణ, జీనియస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ తదితర ప్రాంతాల లో అధ్యాపక, సిబ్బంది అభిమానుల సమక్షంలో సూర్యనారాయణ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అభిమానులు కేక్ ను కట్ చేసి సూర్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జీనియస్ హై స్కూల్ చైర్మన్ పడాల శ్రీనివాస్, జీనియస్ ప్రిన్సిపల్ స్వర్ణలత మరియు సిబ్బంది జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాలల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి మరియు సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సాధికారత సదస్సులో డీకే అరుణ

**హైదరాబాద్, జనవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్ హెచ్ఐసిసి నోవోటెల్ హోటల్స్‌లో రెండవ రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన మహిళా సాధికారత సదస్సుకు ముఖ్య అతిథిగా డీకే అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా, మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం, ఆవశ్యకత పట్ల తన అనుభవాన్ని పంచుకున్నారు. ఆమె మాట్లాడుతూ, వచ్చే టర్మ్ నుంచే మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు రాబోతున్నాయని, రాజకీయాల్లోకి రావాలనుకునే వారు ఇప్పట్నుంచే గ్రౌండ్ వర్క్ చేసుకోవాలని సూచించారు. మొక్కవోని ధైర్యం, కమిట్మెంట్‌తో ముందడుగు వేస్తే ఏదైనా సాధించవచ్చని, చట్ట సభల్లో 33% రిజర్వేషన్లను




మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలు ఎక్కడా వెనకడుగు వేయకూడదని, తన రాజకీయ జీవితమే ఇందుకు ఉదాహరణ అని చెప్పారు. మహిళలు రాజకీయాల్లో రాణించడం సాధ్యమేనని, గెలిచానని, నిలిచానని అన్నారు. రాజకీయ రంగం ప్రజలకు అన్ని రకాలుగా సేవలు చేసే సువర్ణ అవకాశమని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరినీ కలుసుకునే అవకాశం కల్పిస్తున్న ప్రపంచ తెలుగు సమాఖ్య ఫోరం నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగు జాతి ఖ్యాతి విశ్వవ్యాప్తం కావాలని ఆకాంక్షించారు.

# అవుటర్ రింగ్ రోడ్డా? లేక డంపింగ్ యార్డా!?

–హైదరాబాదులో ఔటర్ రింగ్ రోడ్డు నిర్వాహన పై సామాజిక కార్యకర్త నరేష్ దండు మండిపాటు



నరేష్ దండు



**హైదరాబాద్, జనవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సామాజిక కార్యకర్త నరేష్ దండు మాట్లాడుతూ, హైదరాబాద్ మహా నగరానికి అవుటర్ రింగ్ రోడ్డు ఒక మణిహారమని పేర్కొన్నారు. కానీ, ఈ రహదారిపై వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా పడి ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సర్వీసు రోడ్ల వెంట భారీగా నిర్మాణ వ్యర్థాలు పేరుకుపోతుండడం, పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తిందని తెలిపారు. పగలు, రాత్రి టిప్పర్లలో వ్యర్థాలను తెచ్చి సర్వీసు రోడ్ల వెంబడి పోస్తున్నారన్నారు. దీనితో వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతోందని, కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అవుటర్ రింగ్ రోడ్డు నిర్వహణ ఎలా ఉన్నా టోల్ ఆదాయం మాత్రం భారీగా ఉంటుందని, నెలకు టోల్ వసూలు ద్వారా రూ.60 కోట్ల వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. నిత్యం 1.5 లక్షల వాహనాలు ఓఆర్ఆర్ పై ప్రయాణిస్తాయన్నారు. నగరానికి వచ్చే అన్ని జాతీయ, రాష్ట్ర రహదారులతో ఓఆర్ఆర్‌కు అనుసంధానం ఉందని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన ఓఆర్ఆర్ నిర్వహణపై సక్రమంగా దృష్టి పెట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయని అన్నారు. ఇప్పటికే ఓ ప్రైవేటు సంస్థ 30 ఏళ్లకు ఓఆర్ఆర్‌ను లీజుకు తీసుకుందని, ఆ సంస్థ ప్రధాన క్యారేజ్‌వే నిర్వహణ వరకు మాత్రమే చూస్తోందని, సర్వీసు రహదారుల నిర్వహణ లేకపోవడంతో అవి డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయని విమర్శించారు. హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు దృష్టి సారించి, ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వాహనదారులు కోరుతున్నారని నరేష్ దండు అన్నారు.

# ప్రభుత్వ పథకాలలో పైరవీలకు ఆస్కారం ఇవ్వద్దు

– దయానంద్ ముదిరాజ్

**వనపర్తి, జనవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
శనివారం వనపర్తి పట్టణం లో వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో పైరవీలకు ఆస్కారం ఇవ్వవద్దని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో గ్రామాల్లో ఇప్పటికే పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయుటకు సర్వేలను ముమ్మరం చేసింది. అధికారులు పారదర్శకంగా నిరుపేదలకు అందవలసిన పథకాలను ప్రజలకు అందించే విధంగా ముందుకు సాగాలని కోరారు. విద్యావ్యవస్థలో ప్రైవేటు ఉపాధ్యాయులు కూడా ఒక భాగమే ప్రభుత్వం నుంచి అందించే సత్కారాలు పురస్కారాలు ప్రైవేటు ఉపాధ్యాయులకు కూడా అందే విధంగా చూడాలని కోరారు. వనపర్తి పట్టణంలో సీఎం కప్ పేరిట ప్రభుత్వ జూనియర్



కళాశాల క్రీడా ప్రాంగణ సుందరీకరణకు లక్షల రూపాయలు వేచిoచినట్లు కౌన్సిల్ తీర్మానంలో ఉంచారని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుస్తుంది. క్రీడా ప్రాంగణ సుందరీకరణకు లక్షల రూపాయలు వేచిస్తే రాష్ట్రస్థాయిలో పాల్గొంటున్న క్రీడాకారులకు కనీసం క్రీడా దుస్తులు,క్రీడా పరికరాలు ఎందుకు అందజేయ లేక పోయారని ప్రశ్నించారు??. సీఎం కప్ రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రభుత్వంతో సహాయ సహకారాలు అదే విధంగా చర్యలు చేపట్టాలి. సీఎం కప్ క్రీడల ద్వారా లబ్ధి పొందిది ఎవరు?? ఇతర జిల్లాల్లో క్రీడా దుస్తులను ఏర్పాటు చేశారు మరి మన జిల్లాలో ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు?? సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు అందవలసిన 28 రకాల కిట్లు బెడ్లు, దుప్పట్లు రగ్గులు, తక్షణమే అందజేయాలని కోరారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెనూ బోర్డు ప్రకారం అందవలసిన భోజనాన్ని అందించే విధంగా ప్రభుత్వం, అధికారులు కృషి చేయాలని కోరారు. ఇంకా ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లు ఏర్పాటు చేయని పాఠశాలలను గుర్తించాలి. ఎస్ఎస్ఏ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె విద్యావ్యవస్థ పై ప్రభావం చూపుతుంది కనుక ప్రభుత్వం స్పందించాలని కోరారు.

# సోషల్ టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి

– అభినందించిన టీజేయూ జిల్లా మండల కమిటీ

**ఆలేరు ఆర్సీ, జనవరి 04 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు కుమారుడు గడ్డం సోను కూరేళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నారు . సోషల్ ఫోరమ్ వారు నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి అందుకున్న గడ్డం సోనుకి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా , టీజేయూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ , టీజేయూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు , టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీజేయూ మండల కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ , టీజేయూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్



, టీజేయూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ సరస్వతి పుత్రుడు , ఒక జర్నలిస్ట్ కుమారుడు సోను ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కార్పోరేట్ పాఠశాలకి ఏమాత్రం తీసిపోని విదంగా చదువుతూ నేడు జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో తన సత్తా చాటి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి అందుకొని చదువు చెబుతున్న గురువులకు , కన్న తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చిన సోను ని చూస్తుంటే సంతోషంగా ఉందని అన్నారు . నా కుమారుణ్ణి అభినందించి ఆశీర్వదించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబాకి , టీజేయూ నాయకులకు పేరు పేరునా గడ్డం నాగరాజు ధన్యవాదాలు తెలిపారు .